# Sri Sathya Seva Organisations
## Andhra Pradesh

---

**సర్క్యులర్ సంఖ్య** 35/SP/AP 03.12.2022

సాయి సోదర సోదరీమణులకు సాయిరాం,

## ఇంటిభజనలు

స్వామివారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో స్వామివారి 97వ జన్మదినోత్సవ వేడుకలు ఆనందముగా జరుపుకున్నాము. ఇందుకు స్వామివారికి కృతజ్ఞతలు మరియు మీ అందరికీ అభినందనలు. ఇప్పటినుంచి స్వామి వారి 98వ జన్మదినోత్సవ వేడుకలకు సన్నద్ధం కావాలి. ఇందులో భాగంగా మన జోన్ అధ్యక్షులు ప్రొ. ముకుందన్ గారి ఆదేశానుసారం ఇప్పటినుంచి స్వామివారి 98వ జన్మదినోత్సవం వరకు అన్ని జిల్లాలలో అన్ని సమితిలు ద్వారా వీలైనన్ని ఎక్కువ రోజులు ఇంటి భజనలు జరిగేలా సమితి కన్వీనర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకొని వెంటనే అమలు అయ్యేలా కృషి చేయవలసిందిగా మనవి.

"కలౌ స్మరణాన్ ముక్తి:" అన్నారు. కేవలం భగవన్నామస్మరణ తోనే ముక్తి సాధ్యం అయ్యే ఈ కలియుగంలో, అదీ భగవదావతారంతో సమకాలీనులుగా జన్మించటం మన ఎన్నో జన్మల సుకృతం. ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనుటకు చక్కని మార్గం ప్రతిరోజూ నామస్మరణ చేయటం. స్వామి మనకు ప్రసాదించిన మహత్తర అవకాశం భజన మరియు నగర సంకీర్తన. కనుక మనం అందరం స్వామివారి 100వ జన్మదినోత్సవాన్ని దృష్టిలో పెట్టుకొని వీలైనన్ని ఎక్కువసార్లు ఇంటి భజనలు నిర్వహించుకొంటూ ఆ నామస్మరణ కార్యక్రమంలో పాల్గొని స్వామి అనుగ్రహానికి పాత్రులమై జీవితాలను సార్ధకం చేసుకొందాము.

ఇది దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం వెంటనే అమలులోకి వచ్చేవిధంగా జిల్లాల అధ్యక్షులు బాధ్యత తీసుకొనవలసిందిగా మనవి.

సదా శ్రీ సత్యసాయి భగవానుని సేవలో

**(ఆర్.లక్ష్మణరావు)**

రాష్ట్ర అధ్యక్షులు,

శ్రీ సత్యసాయి సేవా సంస్థలు,

ఆంధ్రప్రదేశ్

R Lakshmana Rao - State President, SSSSO AP
9440168606
Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001.
sp.ap@ssssoindia.org
rlaxmanarao@rediffmail.com